
కోనరావుపేట: ధర్మారంలో..


వేములవాడలో..


తంగళ్లపల్లిలో..

జాతిపితకు నివాళి

మహాత్ముని ఆదర్శం.. ఆచరణీయం

- సిరిసిల్లలో ఘనంగా గాంధీ జయంతి
- రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో..


ముస్తాబాద్‌లో..


ముస్తాబాద్: గూడెంలో

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని జిల్లాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల, కులసంఘాల ప్రతినిధులు మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లర్పించారు. వాడవాడలో జాతిపిత జయంతి వేడుకలను చేసుకున్నారు.

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలోని గాంధీ విగ్రహానికి చైర్‌పర్సన్ జిందం కళ బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, టీఎస్పీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఆర్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ గడ్డం నర్సయ్య, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, కాంగ్రెస్ నాయకులు నాగుల సత్యనారాయణగౌడ్, సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కామని వనిత, వెల్ముల స్వరూప పాల్గొన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, మున్సిపల్ మాజీచైర్మన్ ఆడెపు రవీందర్, సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘం, యూత్ వింగ్, సిరిసిల్ల సాహితీ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జనపాల శంకరయ్య, వాసరవేణి పరుశురాం పాల్గొన్నారు.

వేములవాడ: గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దామని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, కమిషనర్ అన్వేష్ అన్నారు. మున్సిపల్ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి వారు సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్ రావు

చందుర్తి: మండల కేంద్రంలో గాంధీజీ విగ్రహానికి జెడ్పీటీసీ నాగం కుమార్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జ మల్లేశం, జిల్లా కార్యదర్శి గొట్టే ప్రభాకర్, ఎంపీటీసీలు పులి రేణుక, వెల్పుల దేవస్వామి నివాళి అర్పించారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి గాంధీ జయంతి వేడుకల్లో ఎంపీపీ పడిగెల మానస, ఎస్సై వెంకటేశ్వర్లు, సర్పంచ్ అనిత, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాజన్న, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బూర వజ్రమ్మ, జెడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీడీవో శ్రీధర్, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు ఉన్నారు.

ముస్తాబాద్: మండల పరిషత్‌లో గాంధీ చిత్రపటానికి ఎంపీపీ శరత్‌రావు పూలమాల వేసి నివాళి అర్పించారు. జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: గాంధీ జయంతి సందర్భంగా సోమవారం వేములవాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రుద్రంగి: మండల పరిషత్ కార్యాలయంలో రుద్రంగి ఎంపీపీ గంగం స్వరూపారాణి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వికలాంగులకు ప్రభుత్వం నుంచి వచ్చిన సైకిళ్లను అందజేశారు.

గంభీరావుపేట: మండలంలో గ్రామ గ్రామాన గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి గాంధీకి నివాళి అర్పించారు.

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండల కేంద్రంలో జెడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, ఎంపీడీవో చిరంజీవి పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగుల కనుకయ్య, ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కోనరావుపేట, ధర్మారం గ్రామాల్లోని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సర్పంచ్ గున్నాల అరుణ, అగ్రహారం ఆలయ డైరెక్టర్ సిద్దంశెట్టి శ్రీనివాస్, ఉపసర్పంచ్ వెంకన్న పాల్గొన్నారు.


చందుర్తి: పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ


బోయినపల్లి: విలాసాగర్‌లో..


మాట్లాడుతున్న ఎంపీపీ బూర వజ్రమ్మ


వేడుకల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ జిందం కళ


ఎల్లారెడ్డిపేటలో


వీర్నపల్లిలో..


గంభీరావుపేటలో నివాళి అర్పిస్తున్న సర్పంచ్, తదితరులు


రుద్రంగిలో..

దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ


ట్రైసైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ముస్తాబాద్: గాంధీజీ 154వ జయంతి సందర్భంగా దివ్యాంగులకు ప్రభుత్వం అందజేస్తున్న ట్రైసైకిళ్లను ఎంపీపీ శరత్‌రావు చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. మండల పరిషత్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, సూపరిండెంటెంట్ శ్రీనివాస్, స్వామి పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల శ్రమదానం


శ్రమదానం చేస్తున్న వలంటీర్లు

ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు చదువుతో పాటు సమాజహిత సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు శ్రమదానం చేశారు. కళాశాల ఆవరణలో గడ్డి చెక్కడంతో పాటు చీపుర్లతో ఊడ్చి శుభ్రం చేశారు. తరగతి గదులకు ఆనుకోని ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు తాజోద్దిన్, లక్ష్మి, వలంటీర్లు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు చేయండి

బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామంలో శ్మశానవాటికకు వెళ్లే రోడ్డుకు మరమ్మతు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రోడ్డు పూర్తిగా చెడిపోవడంతో వాహకులకు ఇబ్బందిగా మారిందన్నారు.

బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

ముస్తాబాద్: భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని ఆ పార్టీ ప్రవాస్ యోజన నాయకుడు మధు అన్నారు. ముస్తాబాద్‌లో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హన్మంత్‌గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా శాస్త్రి జయంతి

సిరిసిల్లటౌన్: భారత మాజీ ప్రధానమంత్రి దివంగత లాల్ బహదూర్ శాస్త్రి ఆదర్శం అన్ని తరాలు, వర్గాల వారికి ఆచరణీయమని మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్ అన్నారు. సోమవారం శాస్త్రీ జయంతి వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో ఘనంగా నిర్వహించగా ఆయన మాట్లాడారు. శాస్త్రీ ప్రధానిగా 1964–66 ఉన్నప్పుడు పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో భారత్‌ను గెలిపించి జైజవాన్.. జైకిసాన్ నినాదాన్ని జాతికి అందించారన్నారు. ఆయన మరణం ఇప్పటికీ మిస్టరీగా ఉన్నా..ఆయన ఆదర్శనీయ విధానాలు యువత ఆచరించాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అహ్మద్, ఎనగంటి నరేశ్, గుడ్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.


బీజేపీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవం

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

వేములవాడ: వేములవాడ ప్రజలు మార్పు కోరుతున్నారని, ఈ ప్రాంతం వారు కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కేవలం ఎన్నికల సమయంలో డబ్బుల మూటలతో వచ్చే వారిని తరిమికొట్టండని, ఆపద సమయంలో వెంటుండే నాయకుడిని ఎన్నుకోండని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేడ్కర్‌నగర్, గాంధీనగర్‌లలో ఆయన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి స్కీం, వరికి మద్దతు ధర, రెండు లక్షల రుణమాఫీ, యువకుడికి రూ.5 లక్షల కార్డులు, రూ.4 వేల పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, పేదలకు 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ఇస్తామన్నారు.


వేములవాడలో గడప గడపకు కాంగ్రెస్‌లో డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్

ఫొటో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

తంగళ్లపల్లి: తెలంగాణ ఫొటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 6,7,8 వ తేదిలలో హైదరాబాద్‌లో జరగబోయే ఫొటో ఎక్స్‌పో పోస్టర్‌ను జెడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు సోమవారం ఇల్లంతకుంటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్స్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఫొటో వీడియోగ్రాఫర్స్ అధ్యక్షుడు గూడ బాబు, బాలకిషన్, మోహన్, రేగుల కృష్ణ, దాసు, యాదగిరి, శ్రీధర్, రాజేశ్ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్ వేణు

కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలి

చందుర్తి: ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చిలుక పెంటయ్య ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక రైతు వేదికలో సోమవారం రైతులతో ఏర్పాటు చేసి సమావేశంలో రైతులు పడుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు చేపట్టే చర్యలపై చర్చించారు. 100 మంది రైతులు పాల్గొన్నారు.

ఏఎంసీ అభివృద్ధిపై ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడికి నివేదిక

ముస్తాబాద్: పోతుగల్ ఏఎంసీ అభివృద్ధి పనుల విషయంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కరీంనగర్‌లో సోమవారం కలిసినట్లు చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ తెలిపారు. ఏఎంసీ అభివృద్ధిలో పెండింగ్ పనులపై వినతి పత్రం అందజేశామన్నారు. ఏఎంసీ పరిధిలోని గ్రామాలలో రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తామని తెలిపామన్నారు.

నిరుపేదలకు చేయూత

కోనరావుపేట: ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు దెబ్బతిన్న నిరుపేదలకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం టార్పాలిన్‌ను అందజేశారు. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన 9 మందికి టార్పాలిన్ షీట్లను వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చెన్నమనేని శ్రీకుమార్, సర్పంచ్ గున్నాల అరుణ, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గుడ్ల రవి, ప్రతినిధులు గుడ్ల సునీల్, ఇరుకుల్ల భాస్కర్ అందజేశారు.

భూమిపూజ

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం చీర్లవంచ గ్రామంలోని బేడ బుడగజంగాల సంఘ భవన నిర్మాణానికి ఎంపీపీ బూర వజ్రమ్మ సోమవారం భూమిపూజ చేశారు. జెడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, వైస్ ఎంపీపీ రవిచందర్‌రావు, సర్పంచ్ రంగు సత్తెమ్మ, ఎంపీటీసీ వనపర్తి దేవరాజు, ఉపసర్పంచ్ సందనల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మహాత్ముని విగ్రహావిష్కరణ


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రవీందర్‌రావు

గంభీరావుపేట: జాతిపిత మహాత్మా గాంధీ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మండలంలోని దమ్మన్నపేటలో నూతనంగా నిర్మించిన గాంధీజీ విగ్రహాన్ని ఆయన సోమవారం ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రతి ఒక్కరికి అహింసా, సత్యం, నిజాయితీ గొప్పదనాన్ని చాటిచెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ వంగ కరుణ, జెడ్పీటీసీ విజయ, సర్పంచ్ లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి పాల్గొన్నారు.

గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం

సిరిసిల్లటౌన్: మధ్యాహ్న భోజన కార్మికుల పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు 14 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల డిమాండ్లను నేరవేర్చాలన్నారు. ఏఐటీయూసీ నాయకులు సమాల మల్లేశం, అజ్జ వేణు, కదారి రాములు, మీసం లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇంటి స్థలం

ముస్తాబాద్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే ఆరు గ్యారంటీ పథకాలపై మండలంలోని ఆవునూర్‌లో సోమవారం అవగాహన కల్పించామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి తెలిపారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతులు పండించిన ఉత్పత్తులకు క్వింటాలుకు రూ.500 బోనస్, రైతులకు ఏటా రూ.15వేల పంట సాయం, ప్రతి మహిలకు నెలకు రూ.2500 పెన్షన్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద రూ.6లక్షల సాయం అందిస్తామన్నారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం అందజేస్తామన్నారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మిర్యాల్‌కార్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, సారగొండ రాజిరెడ్డి, నర్సింలు, నవీన్, రాజు, చంద్రమౌళి, రాంరెడ్డి పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ముస్తాబాద్/చందుర్తి/ఇల్లంతకుంట/రుద్రంగి: వర్కింగ్ జర్నలిస్టులతోపాటు డెస్క్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ముస్తాబాద్, చందుర్తి, తంగళ్లపల్లిలో గాంధీ విగ్రహనికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్‌లో టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు రాసమడుగు వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ మీడియా చట్టాన్ని, మీడియా కమిషన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులతోపాటు డెస్కు జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్‌కార్డులను అందజేయాలన్నారు. అలాగే నివేశన స్థలాలను అందించి, డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. రైల్వే పాసును పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించేలా గాంధీ బుద్ధి పుట్టించాలని కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మైలారం, జర్నలిస్టులు అబ్రమేని దేవేందర్, రవి, రాజు, రాజేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


ముస్తాబాద్: మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

సంక్షిప్త వార్తలు

కాంగ్రెస్ పార్టీలో చేరిక

గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లిలో బీసీ సేన జిల్లా అధ్యక్షుడు బట్టు ప్రవీణ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని వట్టెంల, ఫాజుల్‌నగర్, తుర్కాషినగర్ గ్రామాల్లో పార్టీ రూరల్ అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను గ్రామాల్లో గడప గడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో వేములవాడ ఎమ్మెల్యేగా డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించి, ఆరోగ్యపరమైన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి కిషన్, సభ్యులు నర్సింహారాజు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ డీజీఎంకు సన్మానం

తంగళ్లపల్లి: మండలంలోని ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సీఎస్‌ఆర్ నిధుల ద్వారా టాయిలెట్స్ నిర్మించిన యూనియన్ బ్యాంక్ డీజీఎం అపర్ణారెడ్డిని సోమవారం అడిషనల్ కలెక్టర్ బి.గౌతంరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడిగెల మానస, ఎంపీడీవో పి.లచ్చాలు, సర్పంచ్ నందగిరి నర్సయ్య, హెచ్‌ఎం బండి ఉపేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ లెక్కలు చూపాలని డిమాండ్

గంభీరావుపేట: మండలం ముస్తాఫానగర్‌లో సోమవారం నిర్వహించతలపెట్టిన గ్రామసభ వాయిదా పడింది. సభలో గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆదాయ, వ్యయాలను రికార్డులతో చూపించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. రికార్డులు అందుబాటులో లేవని తర్వాత గ్రామసభలో చూపిస్తామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. అప్పటి వరకు సభను వాయిదా వేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పంచాయతీ అధికారుల తీరుపై గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు.

ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా దేవయ్య

ముస్తాబాద్: ముస్తాబాద్‌లోని శ్రీశివకేశవుల ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఎలుసాని దేవయ్యయాదవ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ చావడిలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధికి దేవయ్య రూ.5లక్షలు గత ఏడాది అందజేశారు. స్వామి వారల బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు కృషిచేస్తానని పేర్కొన్నారు.